


https://www.tholikranthidaily.in
TEL TEL - 12281

# తొలిక్రాంతి

మన గొంతుకకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక..

హైదరాబాద్
మంగళవారం
17-09-2024

వెల రూ.4/-
సంపుటి: 01 సంచిక: 158
పేజీలు: 04

Published From: Hyderabad
Editor: Malothu Chandrakala


# రెండు వందేభారత్ రైళ్లు ప్రారంభం



- దుర్గ్-విశాఖపట్నం మధ్య వందేభారత్ రైలు
- సికింద్రాబాద్-నాగపూర్ మధ్య రైలు
- వారానికి ఆరు రోజులు నడవనున్న తెలుగు రాష్ట్రాల వందేభారత్ రైళ్లు
- ప్రధాని నరేంద్ర మోదీ

**హైదరాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 16-(తొలి క్రాంతి):**

తెలుగు రాష్ట్రాలకు రెండు వందేభారత్ రైళ్లను ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఏపీ నుంచి దుర్గ్-విశాఖపట్నం వందేభారత్ రైలు, తెలంగాణ నుంచి నాగపూర్-సికింద్రాబాద్ రైలు ప్రారంభించారు.దుర్గ్-విశాఖపట్నం వందేభారత్ రైలు... దుర్గ్ నుంచి వారానికి ఆరు రోజులు (గురువారం మినహా) ఉదయం 5.45గంటలకు బయలుదేరుతుంది. అదేరోజు మధ్యాహ్నం 1.45 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. విశాఖ నుంచి మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభమై, రాత్రి 10.50 గంటలకు దుర్గ్‌కు చేరుకుంటుంది. ఈ నెల 20వ తేదీ నుంచి ఈ రైలు రెగ్యులర్‌గా తిరగనుంది. సికింద్రాబాద్-నాగపూర్ వందేభారత్ రైలు ఈ నెల 19వ తేదీ నుంచి అందుబాటులోకి రానుంది. మంగళవారం మినహా మిగతా ఆరు రోజులు ఈ రైలు నడుస్తుంది. ఈ రైలు ప్రతిరోజు ఉదయం 5.00 గంటలకు నాగ్‌పూర్ నుంచి బయలుదేరి సేవాగ్రామ్, చంద్రాపూర్, బల్లార్షా, రామగుండం, కాజీపేట మీదుగా సికింద్రాబాద్‌కు మధ్యాహ్నం 12.15 గంటలకు చేరుకుంటుంది. మధ్యాహ్నం 1 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి రాత్రి రాత్రి 8.20 గంటలకు నాగపూర్ చేరుకుంటుంది. మహా రాష్ట్ర-తెలంగాణ మధ్య ఇదే తొలి వందేభారత్ రైలు. అంతేకాదు, దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఇదే అతిపెద్ద వందేభారత్ రైలు. దీంట్లో 20 కోచ్‌లు ఉంటాయి.



## తెలంగాణ తల్లిని అవమానిస్తారా?

- తల్లితో ఆటలాడతారా?
- తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాహుల్ గాంధీ తండ్రిది పెడతారా?
- కాంగ్రెస్ పార్టీని తెలంగాణ సమాజం క్షమించదు..
- భట్టి విక్రమార్క గారూ... ఈ సమస్యను పరిష్కరించండి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 16-(తొలి క్రాంతి):**

తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టవలసిన చోట రాహుల్ గాంధీ తండ్రి విగ్రహాన్ని పెడతారా? అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. తెలంగాణ స్వపరిపాలన సౌధం ముందు తుచ్చమైన, స్వార్థ రాజకీయాలకు తెరదీస్తారా? అని ధ్వజమెత్తారు. 'తెలంగాణ తల్లిని అవమానిస్తారా? తెలంగాణ ఆత్మతో ఆటలాడతారా? తెలంగాణ అస్తిత్వాన్నే కాలరాస్తారా? తెలంగాణ ఉద్యమస్ఫూర్తి ఊపిరి తీస్తారా? తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవహేళన చేస్తారా? తెలంగాణ మలిదశ పోరాట దిక్సూచిని దెబ్బతీస్తారా? తెలంగాణ అమరజ్యోతి సాక్షిగా ఘోర అపచారం చేస్తారా?' అని ప్రశ్నల వర్షం కురిపించారు.నాలుగు కోట్ల ప్రజల మిగతా 2లో..



## ఎవడు తొలగిస్తడో నేను చూస్తా

- సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ
- తండ్రిని అడ్డుపెట్టుకుని కొందరు పదవులు పొందలేదా?
- నోరు జారితే ఫాంహౌస్‌లో జిల్లేళ్లు మొలిపిస్తా
- సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 16(తొలి క్రాంతి):**

తెలంగాణ సెక్రటేరియట్‌లో రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటు అంశం తీవ్ర రాజకీయ దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహమా? అంటూ కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో బదులిచ్చారు. ఇవాళ రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మిగతా 2లో..






## వరద బాధితులకు బాసటగా సినీ బృందం

వివరాలు 02లో..







## బిడ్డా..ప్రజలే మీ వీపు చింతపండు చేస్తరు!

- పార్టీ ఫిరాయించిన నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయం..
- రాష్ట్రంలో రాజకీయ దాడులు: ఎంఎల్ఏ కౌశిక్‌రెడ్డి..

**హైదరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 16(తొలి క్రాంతి):**

రాష్ట్రంలో రాజకీయ దాడులకు సీఎం రేవంత్ రెడ్డి కారణమని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తెలిపారు. సీఎం మాట్లాడిన తీరును తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యేను మర్డర్ చేయడానికి స్వయంగా సీఎం మనుషులను పంపారన్నారు. తన ఇంటి మీదికి మనుషులను పంపించినట్లు స్వయంగా ముఖ్యమంత్రే మిగతా 2లో..




అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు.. కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..వారి సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలకు దిక్సూచిగా మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!

తొలిక్రాంతి
తెలుగు దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను

మీకో చక్కని వేదికగా నిలుస్తోంది. ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

సంప్రదించండి
94406 12605 | 63005 52119

తొలిక్రాంతి

మంగళవారం
17, సెప్టెంబర్ 2024

# ఎవడు తొలగిస్తడో నేను చూస్తా





అప్రమత్తంగా ఉండాలి. ఈ కాలకేయ ముఠా మళ్లీ గ్రామాల మీదికి రాబోతోంది" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అధికారం పోయినా బీఆర్ఎస్ నేతలకు మదం దిగలేదని వ్యాఖ్యానించారు. గాంధీ కుటుంబ పాలన అని విమర్శిస్తున్నారని... మరి కేసీఆర్ సీఎంగా, కొడుకు, అల్లుడు మంత్రులుగా వ్యవహరించలేదా అని ప్రశ్నించారు. త్యాగం అంటే సోనియా గాంధీది... వీళ్లు చేసింది కూడా ఓ త్యాగమేనా? అని పేర్కొన్నారు. వారసత్వ రాజకీయాలు అని పదే పదే అంటున్నారు... తండ్రిని అడ్డుపెట్టుకుని కొందరు పదవులు పొందలేదా? అని రేవంత్ నిలదీశారు. నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు ఇందిరా గాంధీ ఏ పదవి కూడా చేపట్టలేదని వివరించారు.

(మొదటి పేజీ తరువాయి..)

ఆయన... ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీఆర్ఎస్ నేతలపై విరుచుకుపడ్డారు. రండి... విగ్రహాన్ని ఎవడొచ్చి తొలగిస్తాడో నేను కూడా చూస్తా... మాపై నోరు జారితే ఫాంహౌస్‌లో జిల్లేళ్లు మొలిపిస్తా అని హెచ్చరించారు. ఆయన ఇంకా షాక్ నుంచి తేరుకోలేదు. ఫాంహౌస్ లో ఆయనకు రెగ్యులర్‌గా షాక్ ట్రీట్ మెంట్‌లు జరుగుతున్నాయి. ఎందుకంటే.. అధికారం పోయింది, ప్రజాపాలన వచ్చింది, గడీలు బద్దలైపో యాయి, ఇవాళ వాళ్ల బతుకులు దివాలా తీశాయి అనే వాస్తవాలు ఆయనకు ఇంకా అర్థం కావడం లేదు కాబట్టి. ఈ లోపల కొంతమంది చిల్లరమల్లరగాళ్లను మాపై మాట్లాడిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలారా దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిందే రాజీవ్ గాంధీ అని వెల్లడించారు. కంప్యూటర్లు రాకపోతే సిద్దిపేటలో ఇడ్లీ, వడ అమ్ముకునేవాళ్లని ఎద్దేవా చేశారు. అవినీతిపరులకు గాంధీ కుటుంబం గురించి మాట్లాడే అర్హత లేదని స్పష్టం చేశారు. ఎక్స్ లో ట్వీట్ చేసేవాళ్లు ఈ విషయాలు గుర్తుపెట్టు కోవాలని పరోక్ష వ్యాఖ్యలు చేశారు.

# బిడ్డా..ప్రజలే మీ వీపు చింతపండు చేస్తరు!

(మొదటి పేజీ తరువాయి..)

ఒప్పుకున్నారని చెప్పారు. రేవంత్ మాటలపై డీజీపీ, హోం శాఖ సెక్రెటరీ స్పందించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్తే తమను అరెస్టు చేశారన్నారు. కాంగ్రెస్ నాయకుల్లో పొంతన లేదని ఎద్దేవా చేవారు. డైవర్షన్ పాలిటిక్స్ భాగంగా మంత్రులు తలో మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. తమపై దాడులు చేసినవారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు.ఓటుకు నోటు కేసులో రేవంత్ వీపు చింతపండు అయిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. అధికార మదంతో రేవంత్‌రెడ్డి కండ్లు నెత్తికెక్కాయన్నారు. రేవంత్ తన ఇంటికి వచ్చి కాళ్లు మొక్కితేనే ఆయన పీసీసీ చీఫ్ అయ్యారన్నారు. తనను చంపేస్తానంటూ ఫోన్ కాల్స్ వస్తున్నాయని చెప్పారు. తనకేమైనా అయితే రేవంత్‌దే బాధ్యత అన్నారు. వందలాది మంది పోలీసుల సహాయంతో తనపై దాడికి తెగబడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ప్రజలే రేవంత్ రెడ్డి వీపు చింతపండు చేసే రోజు దగ్గరలోనే ఉందన్నారు. తెలంగాణ ప్రజల కోసం చావడానికైనా సిద్ధంగా ఉన్నానని తెలిపారు. పార్టీ ఫిరాయించిన నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయమని చెప్పారు.తాను రాజకీయాల్లో వచ్చింది తెలంగాణ ప్రజల కోసమేనని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. రేవంత్ రెడ్డికి సైకలాజికల్ డిజార్డర్ ఉందని ఓ డాక్టర్ చెప్పారన్నారు. కాంగ్రెస్ తొమ్మిది నెలల పాలనలో రాష్ట్రాన్ని 9 ఏండ్లు వెనకకు తీసుకెళ్లారని విమర్శించారు. రేవంత్ రెడ్డి పొద్దున ఒక మాట, సాయంత్రం ఒక మాట మాట్లాడుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరికెపూడి గాంధీ ఏ పార్టీ సభ్యుడో భట్టి విక్రమార్క లేదా శ్రీధర్ బాబు చెప్పాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ తల్లిని అవమానిస్తారా?

(మొదటి పేజీ తరువాయి..)

గుండెచప్పుడైన తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టవలసిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం ఏమిటన్నారు. కాంగ్రెస్‌ను తెలంగాణ సమాజం ఎప్పటికీ క్షమించదని హెచ్చరించారు.


**భట్టి విక్రమార్క గారూ... ఈ సమస్యను పరిష్కరించండి..**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉచిత కరెంట్ అన్నప్పుడు సుదీర్ఘంగా విద్యుత్ లేకుండా చేస్తారని ఊహించలేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. సూర్యాపేట జిల్లా మామిళ్లగూడెంలో '16 రోజులుగా కరెంట్ కట్' అని పత్రికలో వచ్చిన క్లిప్పింగ్‌ను కేటీఆర్ ట్వీట్ చేశారు. ఇక్కడ పదహారు రోజులుగా కరెంట్ లేదని, పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా దెబ్బతిన్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వెంటనే జోక్యం చేసుకోవాలని ఆయనను ట్యాగ్ చేశారు. ఈ గ్రామంలో విద్యుత్‌ను వెంటనే పునరుద్దరించాలని భట్టివిక్రమార్కను కోరారు. విద్యుత్ అంతరాయాన్ని పరిష్కరించేందుకు 16 రోజులు తీసుకోవడం ఏ ప్రభుత్వానికీ సరికాదన్నారు.



# అందుకే బీజేపీ విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తోంది

- యోధుల పోరాటంతో నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కలిగింది
- రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను ఆవిష్కరించాలి
- మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్




**హైదరాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 16-(తొలి క్రాంతి):**

ఎంతోమంది యోధుల పోరాటంతో నిజాం, రజాకార్ల నిరంకుశ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కలిగిందని, అందుకే బీజేపీ విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తోందని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బీజేపీ నాయకులతో కలిసి పరేడ్ మైదానంలో జరుగుతున్న విమోచన దినోత్సవ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నేడు విమోచన దినోత్సవానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. విమోచన దినోత్సవానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా వస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఈ విమోచన దినోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణకు స్వాతంత్ర్యం సిద్ధించిన రోజుగా భావించి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను ఆవిష్కరించాలని కోరారు. పరేడ్ మైదానంలో ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం, నిజాం పరిపాలన నుంచి తెలంగాణ విముక్తి కోసం అమరులైన పోరాట యోధుల ఛాయాచిత్ర ప్రదర్శనను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా, తెలంగాణ స్వాతంత్ర్యం కోసం అమరులైన పోరాట యోధుల చరిత్రను తెలంగాణ ఎన్నటికీ మరువదని సంతకాల సేకరణ పట్టికలో పొందుపరిచారు.

# తెలంగాణ తల్లి విగ్రహాలకు నేడు పాలాభిషేకాలు..

**హైదరాబాద్, సెప్టెంబర్16-(తొలి క్రాంతి):**

సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి వ్యతిరేకంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. నేడు తెలంగాణలోని అన్ని నియోజకవర్గాల్లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలకు తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థానంలో కేవలం రాజకీయ దురుద్దేశంతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి, తెలంగాణ తల్లిని అవమాన పరిచిన రేవంత్ రెడ్డి వైఖరిని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారు. తెలంగాణ అస్తిత్వంతో పెట్టుకున్నోళ్లెవరూ రాజకీయాల్లో బతికి బట్టకట్టలేరన్న విషయం రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పేర్కొంది.

# వరద బాధితులకు బాసటగా సినీ బృందం

**హైదరాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 16-(తొలి క్రాంతి):**

వరద బాధితుల సహాయార్థం అగ్రనటుడు, కేంద్ర మాజీ మంత్రి 'మెగాస్టార్' చిరంజీవి ముఖ్యమంత్రి సహాయ నిధికి 50 లక్షల రూపాయలు విరాళం అందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి జూబ్లీహిల్స్ నివాసంలో కలిసిన చిరంజీవి ఈ మేరకు విరాళం చెక్కును అందజేశారు. అలాగే తన కుమారుడు రామ్ చరణ్ తరపున మరో 50లక్షల రూపాయల చెక్కును కూడా సీఎం రిలీఫ్ ఫండ్ కు చిరంజీవి అందజేశారు. సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వానికి అండగా నిలిచి ఔదార్యం చాటుకున్న చిరంజీవి కుటుంబానికి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంలో సీఎం వెంట మంత్రి సీతక్క కూడా ఉన్నారు. వరద బాధితుల సహాయార్థం పలువురు సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు అందించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రిని కలిసిన యువ నటుడు విశ్వక్ సేన్ 10లక్షల రూపాయల విరాళం చెక్కును అందజేశారు. మరో యువ నటుడు సాయి ధరమ్ తేజ్ 10 లక్షల విరాళం అందించారు. అలాగే, సీనియర్ నటుడు అలీ 3 లక్షల రూపాయల విరాళం చెక్కును అందజేశారు. సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వానికి అండగా నిలిచి ఔదార్యం చాటుకున్న వీరందరికీ ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంలో సీఎం వెంట మంత్రి సీతక్క, ఎంపీ కడియం కావ్య, ఇతర నేతలు ఉన్నారు.వరద బాధితుల సహాయార్థం పలువురు ప్రముఖులు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు అందించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి ని కలిసిన మాజీ మంత్రి గల్లా అరుణకుమారి అమర రాజా గ్రూప్ తరపున 1కోటి రూపాయల విరాళం చెక్కును అందజేశారు.మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి 25 లక్షల రూపాయల విరాళం అందజేశారు. గరుడపల్లి ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ డైరెక్టర్ సంజయ్ గరుడపల్లి 25 లక్షల రూపాయల విరాళం అందజేశారు. సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వానికి అండగా నిలిచి ఔదార్యం చాటుకున్న వీరందరికీ ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులందరికి రేషన్ కార్డులిస్తాం

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 16-(తొలి క్రాంతి):**

అక్టోబర్లో కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీ చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.సోమవారం జలసౌధలో మరో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు.'పదేళ్లలో నామమాత్రంగా రేషన్ కార్డులిచ్చారు. ఖరీఫ్ నుంచిన వడ్లకు క్వింటాలుకు 500 అదనంగా ఇవ్వబోతున్నాం జనవరి నుంచిన్ కార్డు దారులకు సన్న బియ్యం ఇస్తాం. పారదర్శకంగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలనుకుంటున్నాం. గత ప్రభుత్వ హయాంలో 49476 రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చారు. అవి కూడా బై ఎలక్షన్‌ఉన్న నియోజక వర్గాల్లో మాత్రమే ఇచ్చారు. పద్ధతి ప్రకారంఎక్కడా ఇవ్వలేదు. మా ప్రభుత్వ హయాంలో అర్హులైన అందరికి రేషన్కార్డులిస్తాం' అని తెలిపారు.

# కేంద్రం కులగణన వెంటనే చేపట్టాలి

- కాంగ్రెస్ ఎంపీ రేణుక చౌదరి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్16-(తొలి క్రాంతి):**

కుల గణనపై మోదీ సర్కార్ ఎందుకు నిర్ణయం తీసుకోవడం లేదని కాంగ్రెస్ ఎంపీ రేణుక చౌదరి ప్రశ్నించారు. కుల గణన చేపట్టాలని రాహుల్ గాంధీ దేశానికి దిక్సూచిగా నిలిచారని చెప్పారు. కుల గణన ఎందుకు చేపట్టాలనే దానిపై రాహుల్ సమగ్ర కారణాలతో వివరించారని గుర్తుచేశారు. రేణుక చౌదరి సోమవారం ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కుల గణన చేపట్టాలని దేశ ప్రజలంతా కోరుతున్నారని అన్నారు.కుల గణన నిర్వహించకుండా ప్రభుత్వాన్ని నిలువరిస్తున్న కారణాలేంటని ఆమె నిలదీశారు. కాషాయ పాలకులకు ఇష్టం ఉన్నా లేకున్నా కుల గణన జరుగుతుందని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహిస్తామని ఆమె స్పష్టం చేశారు. ఇక, జన గణన నిర్వహించకపోవడం మోదీ ప్రభుత్వ బలహీనతను వెల్లడిస్తోందని కర్నాటక మంత్రి, కాంగ్రెస్ నేత ప్రియాంక్ ఖర్గే అంతకుముందు పేర్కొన్నారు. గణాంకాలు లేకపోవడంతో మోదీ ప్రభుత్వం విధాన వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోందని దుయ్యబట్టారు.




# గణేష్ శోభయాత్రను ప్రశాంతంగా జరుపుకోవాలి ఎస్ఐ కే.రాజశేఖర్

**ములకలపల్లి, సెప్టెంబర్ 16-తొలి క్రాంతి:**



ములకలపల్లి మండల సర్కిల్ పరిధిలో జరుగు గణపతి నిమజ్జనం సందర్భంగా ములకలపల్లి ఎస్సై కే.రాజశేఖర్ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు పలు సూచనలు సూచించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి నియమాలు కచ్చితంగా పాటించాలని అన్నారు. అధిక సౌండ్స్ నిచ్చే డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదు. విగ్ర హాలను తీసుకువెళ్లే వాహనాలపై మద్యం మత్తులో ఉన్న వారిని అనుమతించకూడదని అన్నారు. ఈ విషయాన్ని ఉత్సవ కమిటీ నిర్వాహకులు దృష్టిలో పెట్టుకోవాలని అన్నారు. రెచ్చగొట్టే నినాదాలు చేయడం మతస్థలాల దగ్గర ఊరేగింపులను ఆపడం వంటివి చేయరాదన్నారు. కనుల పండుగగా జరుగు గణేష్ నిమజ్జన యాత్రను ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో జరపాలని ఎవరు కూడా ఇతర భక్తులకు కానీ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగేలా ప్రవర్తించరాదని ఆయన తెలిపారు. ప్రతి విగ్రహం నిమజ్జనం వీలైనంత త్వరగా బయలుదేరాలని , వాహనాలపై పరిమితికి మించి భక్తులు వెళ్లకూడదని తెలిపారు. ఊరేగింపు సమయంలో కరెంటు తీగలను గమనించి వాహనాన్ని నడపాలి ప్రజలు శాంతియుతంగా గణేష్ నిమజ్జన శోభాయాత్రను జరుపుకునేందుకు ముందస్తు ప్రణాళికతో అన్ని శాఖల సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా జరిగేందుకు పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ఎవరైనా ఈ సూచనలు పాటించనట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.



# సింగభూపాలెం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

- మంత్రి జూపల్లిని కలిసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**హైదరాబాద్, సెప్టెంబర్ 16-తొలి క్రాంతి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం సింగభూపాలెం ప్రాజెక్టును పర్యాటక పరంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధుల మంజూరు చేస్తానని మంత్రి జూపల్లి క్రిష్ణారావు హామీ ఇచ్చారని నాగా సీతారాములు తెలిపారు. సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం ప్రాజెక్టును పర్యాటక ప్రాంతంగా మార్చాలని ఇటీవల ఎంపీ రఘురాం రెడ్డి, టీపీసీసీ సభ్యుడిగా తాను మంత్రిని కోరిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నో వనరులు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిందని తెలంగాణలో ప్రపంచ స్థాయి పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, అందులో భాగంగా భద్రాద్రి జిల్లాలో ప్రకృతి రమణీయమైన ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, చారిత్రక, వారసత్వ సంపదకు నెలవుగా ఉందని అన్నారు. ఇలా ఎన్నో అవకాశాలు, వనరులు ఉన్నప్పటికీ, గడిచిన 10 సంవత్సరాల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పర్యాటక ప్రాంతాలను నిర్లక్ష్యం చేసిందన్న ఆయన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్న క్రమంలో జిల్లాలోని సింగభూపాలెం ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పర్యాటక ప్రాంతంగా మార్చేందుకు కృషి చేయాలన్నారు. దీనిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, ఎంపీ రఘురాంరెడ్డి లను కలిసి వారి ద్వారా నివేదిక పంపుతామని ఆయన అన్నారు. మంత్రిని కలిసిన వారిలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య ఉన్నారు.




## సెప్టెంబరు-17 తెలంగాణాకు విద్రోహ దినం: పిడిఎస్‌యు

**ఇల్లందు, సెప్టెంబర్ 16-తొలి క్రాంతి:**


ఇల్లందు పట్టణంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడి ఎస్ యు అధ్వర్యంలో సెప్టెంబరు-17 ని తెలంగాణ విద్రోహ దినంగా పాటిస్తూ సదస్సుని నిర్వహించడం జరిగింది. పి డి ఎస్ యు నాయకుడు పి పవన్ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి జె గణేష్ మాట్లాడుతూ..1948 సెప్టెంబర్ 17 నా తెలంగాణలో జరిగింది విలీనం, విమోచన కాదు అని ముమ్మాటికీ విద్రోహమే అని 1947 ఆగస్టు 15నా దేశంలో అధికార మార్పిడి జరిగినప్పటికీ తెలంగాణ రాష్ట్రం మాత్రం నవాబు పాలనలో ఉంది అని నిరంకుశ నిజాం ప్రభువు పాలనపై తెలంగాణ ప్రజలు సాయుధ తిరుగుబాటు చేసి అనేక వేల ఎకరాల భూములను స్వాధీనం చేసుకున్నారని ఈ క్రమంలోనే ప్రజల తిరుగుబాటు భరించలేక అప్పటికి తెలంగాణ పై సైనిక చర్యకు సిద్ధమైన సర్దార్ వల్లభాయ్ పటేల్ కు నిజాం ప్రభువు లొంగిపోయాడని ఈ సందర్భంలోనే నిజాం ప్రభువు తన ఆస్తుల తో సహా దేశం దాటి వెళ్లాడని పటేల్ సైన్యం తెలంగాణ రైతులను ప్రజలను సైనిక చర్యలకు, దాడులకు గురి చేసి అనేకమంది ప్రాణాలు తీశారు. స్వతంత్ర ప్రాంతంగా ఉండాల్సిన తెలంగాణ ని విలీనం పేరుతో తెలంగాణ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేశారని కావున సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినం వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వివేక్, నాయకులు సంతోష్, నరేష్, రవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## సెప్టెంబరు-17 విలీనం, విమోచన కాదు ముమ్మాటికి విద్రోహ దినం: పిడిఎస్‌యు

**పాల్వంచ, సెప్టెంబర్ 16-తొలి క్రాంతి:**

పాల్వంచ పట్టణంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు అధ్వర్యంలో సెప్టెంబరు-17 ని తెలంగాణ విద్రోహ దినంగా పాటిస్తూ సదస్సుని నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో పిడిఎస్యు జిల్లా నాయకుడు కె నాగబాబు మాట్లాడుతూ.. 1948 సెప్టెంబర్ 17 నా తెలంగాణలో జరిగింది విలీనం, విమోచన కాదు అని ముమ్మాటికీ విద్రోహమే అని 1947 ఆగస్టు 15నా దేశంలో అధికార మార్పిడి జరిగినప్పటికీ తెలంగాణ రాష్ట్రం మాత్రం నవాబు పాలనలో ఉంది అని నిరంకుశ నిజాం ప్రభువు పాలనపై తెలంగాణ ప్రజలు సాయుధ తిరుగుబాటు చేసి అనేక వేల ఎకరాల భూములను స్వాధీనం చేసుకున్నారని ఈ క్రమంలోనే ప్రజల తిరుగుబాటు భరించలేక అప్పటికి తెలంగాణ పై సైనిక చర్యకు సిద్ధమైన సర్దార్ వల్లభాయ్ పటేల్ కు నిజాం ప్రభువు లొంగిపోయాడని ఈ సందర్భంలోనే నిజాం ప్రభువు తన ఆస్తుల తో సహా దేశం దాటి వెళ్లాడని పటేల్ సైన్యం తెలంగాణ రైతులను ప్రజలను సైనిక చర్యలకు, దాడులకు గురి చేసి అనేకమంది ప్రాణాలు తీశారు. స్వతంత్ర ప్రాంతంగా ఉండాల్సిన తెలంగాణ ని విలీనం పేరుతో తెలంగాణ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేశారని కావున సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినం వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు రవి, యు నాగరాజు, శ్రీనివాస్, వేణు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సింహాల స్వైర విహారం

### - నిమ్మకు నీరెత్తని అధికారులు..

**దమ్మపేట, తొలిక్రాంతి:**

దమ్మపేట మండల కేంద్రంలో ప్రతి వీధిలో కుక్కల జనాభా విపరీతంగా పెరిగి ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న పలు సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో గత కొన్ని సంవత్సరాలుగా పాలకులు, అధికారులు కుక్కల సంతానోత్పత్తి సంఖ్యను అదుపు చేయకుండా ఉండటం వల్ల అదుపు తప్పి ప్రజలను భయ భ్రాంతులను గురిచేస్తున్నాయని గ్రామ ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. వాహనదారులు, కాలినడకన వెళ్ళే బాటసారులు,ప్రజలు కుక్క కాటుల బారిన పడి తమ ప్రాణాలను అరచేతిన కాపాడుకుంటున్న సందర్భాలు అనేకం ఉన్నాయని ప్రజలు నిట్టూరుస్తున్నారు. సోమవారం మండల కేంద్రంలోని కొత్తపేటలో పసిపాపపై దాడి చేసిన గ్రామ సింహాలు ఇంకా ఎంత మంది ప్రజలపై దాడి చేసి, తమ ప్రాణాలను హరిస్తాయనే భయంతో ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారు. ఈ క్రమంలో సంబంధిత అధికారులు ఈ సమస్యలపై స్పందించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలందరు కోరుకుంటున్నారు.







# వైభవోపేతంగా గణేష్ శోభాయాత్ర

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- గణేశుని దయతో వరదల నుంచి బయటపడ్డాం
- వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి
- సజావుగా వినాయక నిమజ్జనం జరిగేలా నిర్వాహకులు సహకరించాలి
- గణేష్ శోభాయాత్రను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి



**ఖమ్మం, సెప్టెంబర్ 16-తొలి క్రాంతి:**

ఖమ్మం నగరంలో వినాయక నిమజ్జనం సందర్భంగా గణేష్ శోభాయాత్ర వైభవోపేతంగా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ఖమ్మం నగరంలో వినాయక నిమజ్జనం సందర్భంగా గాంధీ చౌక్ వద్ద నుండి నిర్వహించే గణేష్ శోభాయాత్రను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఖమ్మం పట్టణంలో శోభాయాత్ర నిర్వహణ సంతోషదాయకంగా, వైభవోపేతంగా జరగాలని, వినాయకుని నిమజ్జనం సజావుగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. వినాయకుడి దయతో, కృపతో అనుకోని వరదలు వచ్చినప్పటికీ మనం బయట పడ్డామని, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్, ప్రజా ప్రతినిధులంతా క్షేత్ర స్థాయిలో ఉంటూ ప్రజల ప్రాణాలను రక్షించుకున్నామన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇంటింటికి ప్రభుత్వ సహాయం అందించి, ఖమ్మం పట్టణాన్ని యధావిధిగా పునరుద్ధరించడంలో కృషి చేసిన జిల్లా యంత్రాంగానికి, సహకరించిన ఖమ్మం ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఖమ్మం ప్రజలు అందించిన స్ఫూర్తి, సహకారం, శక్తితో ఖమ్మం పట్టణ అభివృద్ధికి విఘ్నేశ్వరుడి దయతో శాయశక్తుల కృషి చేస్తానని మంత్రి తెలిపారు. వినాయక చవితి ప్రకృతికి సంబంధించిన పండుగని, భవిష్యత్తులో ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయకులకు ప్రాధాన్యత కల్పించాలని మంత్రి కోరారు.

మట్టి వినాయకులను ప్రతిష్టించకపోతే నిమజ్జనానికి కూడా భవిష్యత్తులో ఉత్సవ కమిటీలు అనుమతించవద్దని, ప్రకృతి సంరక్షణలో గణేష్ ఉత్సవ కమిటీలు ముందుకు వచ్చి కఠినంగా ఉండాలని మంత్రి తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో బాలగంగాధర్ తిలక్ ప్రారంభించిన వినాయక చవితి వేడుకలు దేశ వ్యాప్తంగా విస్తరించాయన్నారు. సమాజంలోని పేదలు, మధ్యతరగతి, ఉన్నత వర్గాలకు చెందినవారు, అన్ని వర్గాల ప్రజలు చేసుకునే పండగ అని, దీనికి ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు ఘనంగా చేశామని అన్నారు. మన జీవన విధానం సజావుగా కొనసాగడానికి ఎటువంటి విఘ్నాలు, ఆటంకాలు కల్గకుండా ఉండాలని, సమాజం భారత దేశంగా ఉండాలని విఘ్నేశ్వరుని ప్రార్థిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గణేష్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని, ఈ కార్యక్రమాన్ని భక్తులు ప్రశాంతంగా సజావుగా జరుపుకోవాలని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగవద్దని అన్నారు. సజావుగా వినాయక నిమజ్జనం నిర్వహించడంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు అధికారులకు, పోలీసులకు సహకారం అందించాలని మంత్రి సూచించారు. భవిష్యత్తులో గణేష్ శోభాయాత్ర మరింత ఘనంగా నిర్వహించేందుకు ఇంకా ఏమైనా ఏర్పాట్లు చేయాల్సి ఉన్న, సౌకర్యాలు కల్పించాల్సి ఉన్న ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఖమ్మం ప్రజలు ఎల్లప్పుడూ ఇదే విధంగా ఐక్యమత్యంతో అన్ని వర్గాల ప్రజలు ఉంటూ అభివృద్ధి సాధించాలని, మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఇటీవల వచ్చిన భారీ వరదల నుంచి భగవంతుని ఆశీస్సులతో మన జిల్లా బయటపడిందని, వరదలు వచ్చిన సమయంలో బాధితులను ఆదుకునేందుకు క్షేత్రస్థాయిలో అందరం కలిసి పని చేశామని, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు క్షేత్రస్థాయిలో అందించిన సేవలు ప్రశంసనీయమని కలెక్టర్ కొనియాడారు. విఘ్నాలు తొలగించే ఆ వినాయకుడుని ప్రజల జీవితాల్లో ఉన్న కష్టాలు, వరదల వల్ల వచ్చిన ఆపద నుంచి ప్రజలు పూర్తిస్థాయిలో బయటపడే విధంగా అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం నిమజ్జనానికి గణేషులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు డిసిపి ప్రసాద రావు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్రికల్చర్ ఎగ్జిబిషన్‌తో రైతులకు ఎంతో ప్రయోజనం..

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తొలి క్రాంతి:**

కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రెండు రోజుల పాటు రైతుల కోసం ఏర్పాటు చేసిన అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. సోమవారం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి కలెక్టర్ ప్రకాశం స్టేడియంలో ఏర్పాటు చేసిన అగ్రికల్చర్ స్టాల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎకరం,రెండు ,మూడు ఎకరాలతో పాటు ఒక సెంటు భూమి ఉన్న రైతులు సైతం లక్ష రూపాయల వరకు ఆదాయం పొందడం ఎలా అనేది ఈ ఎగ్జిబిషన్ ద్వారా అవగాహన కల్పిస్తారని తెలిపారు. రైతులు ఎన్ని పనులు ఉన్నా ఈ ఎగ్జిబిషన్ ను తిలకించి అవగాహన పొందాలని సూచించారు. అగ్రికల్చర్,హార్టికల్చర్, డిఆర్డిఏ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ఎంతో ఆకర్షణగా నిలిచాయని, అధికారులు సైతం అన్ని అంశాలను రైతులకు కూలంకషంగా వివరిస్తున్నారని అన్నారు. వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధిలోకి తేవడమే లక్ష్యంగా జిల్లాలో సరికొత్త విధానాలను ప్రవేశపెడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వ్యవసాయం చేయడానికి జిల్లాలో అన్ని రకాల వనరులు రైతులకు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని అన్నారు. హైదరాబాద్,ఢిల్లీ వంటి మహానగరాలలో ఈ స్టాల్స్ ఇంతకుముందు ఏర్పాటు చేసే వారని, జిల్లా రైతుల కోసం తొలిసారి అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెండు రోజులపాటు నిర్వహించే అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ కు రైతులు హాజరై పూర్తి అంశాలపై అవగాహన పొంది వ్యవసాయంలో నూతన పద్ధతులను అవలంబించాలని తెలిపారు. అనంతరం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ జిల్లా రైతాంగానికి అవసరమైన అనేక అంశాలు ఈ అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం కోసం జిల్లా రైతులకు కావలసిన అన్ని వనరులను చేకూరుస్తున్నారని చెప్పారు. వ్యవసాయ రంగంలో ఎన్ని రకాల కొత్త పోకడలు ఉంటాయనేది ఈ ఎగ్జిబిషన్ ద్వారా తెలిసిందని ఎమ్మెల్యే చెప్పారు. స్వయంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించి రైతులను ప్రోత్సహించే విధంగా చర్యలు చేపడుతున్నారన్నారు. ఆయిల్ ఫామ్ తో పాటు ఇతర పంటలను సాగు చేసేందుకు రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు. ఇలాంటి అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ను జిల్లాలో తొలిసారిగా ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ ను అభినందించారు. రైతులు తక్కువ ఆదాయంతో పంటలను సాగుచేసి, ఎక్కువ ఆదాయం పొందే విధానాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు, రైతులు,వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.





తొలిక్రాంతి

మంగళవారం
17, సెప్టెంబర్ 2024





# పత్తా లేని చెత్త ట్రాక్టర్?

- నిర్లక్ష్యపు నీడలో గ్రామపంచాయతీలు
- ఈగలు దోమలతో ప్రజలు ఇబ్బందులు
- పంచాయతీ కార్యదర్శులు జర దృష్టి సారించరు..

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తొలి క్రాంతి:**

చెత్త ఎక్కడికక్కడ దర్శనమిస్తూ.. చెత్తను శుభ్రం చేయండి అంటూ రోదిస్తుంది. పత్తా లేని చెత్త ట్రాక్టర్ అంటూ గ్రామ పంచాయతీలలో చర్చ జోరుగా సాగుతుంది. గ్రామపంచాయతీలు చెత్త పై పెద్దగా దృష్టి సారించే పరిస్థితులు లేరు. గ్రామపంచాయతీ కార్యదర్శులు సైతం గ్రామాలలో ఉండే పరిస్థితులు లేవు. అనేక గ్రామపంచాయతీల కార్యదర్శులు పట్టణాలకే పరిమితమవుతూ అరాకొర దర్శనమిస్తూ.. మంత్రుల వ్యాఖ్యలు సైతం మాకు పట్టవ్ అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. గ్రామపంచాయతీలలో పాలన అంతంతమాత్రంగానే సాగుతుంది. వచ్చామా వెళ్ళామా అన్నట్టుగా వచ్చి వెళ్ళిపోతున్నారే తప్ప.. గ్రామపంచాయతీ శుభ్రతపై దృష్టి సారించిన పాపాన గ్రామపంచాయతీ కార్యదర్శులు. వ్యవహారించట్లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి. పడకేసిన పారిశుద్ధమంటూ గ్రామాలలో జోరుగా చర్చ సాగుతూ ప్రభుత్వ ప్రజాప్రతినిధులు దృష్టి సారించి గ్రామాల బాగుపై గ్రామపంచాయతీల అభివృద్ధిపై దృష్టి సారించాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నప్పటికీ, దృష్టి పెట్టె పరిస్థితుల్లో ప్రభుత్వము గాని అధికారులు గానీ లేరనే చర్చ సాగుతుంది. సిబ్బంది నిర్లక్ష్యం, పట్టించుకోని పాలనాధికారులంటూ గ్రామాలలో ప్రజలు చర్చించుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అనేక మండలాలలో ఇదే పరిస్థితి దాపరించింది.ప్రధానంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలు వాటి కనుసందల్లో ఉన్నటువంటి మండలాలు గ్రామాలు గ్రామపంచాయతీలు.. పాలన శుభ్రత నిర్లక్ష్యపు నీడలో కొనసాగుతున్నాయి. గ్రామపంచాయతీలు అనేకం సమస్యలతో సతమౌతమవుతున్నాయి. గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో ఉండాల్సినటువంటి వారు, పట్టణాలలో ఉంటూ అరాకురా దర్శనమిస్తూ, గ్రామ పంచాయతీలపై పెద్దగా దృష్టి సారించట్లేదని విమర్శలు గట్టిగానే వినపడుతున్నప్పటికీ వారి ని పర్యవేక్షణ.. చేయవలసిన అధికారులు సైతం సక్రమంగా పర్యవేక్షణ చేయకుండా స్పెషల్ ఆఫీసర్లు సైతం అరాకురా హాజరవుతూ, సంతకాలు పెట్టి చెక్కేస్తున్నారని చర్చలు జోరుగా సాగుతూ మమ్మల్ని ఎవ్వరు ఏమి చేయలేరంటూ కార్యదర్శులు వ్యవహరిస్తున్న తీరు పలు విమర్శలకు తావిస్తుంది. ప్రజల చేత పన్నులు తీసుకుంటున్నటువంటి ప్రభుత్వాలు ప్రభుత్వాల నుండి జీతాలు



తీసుకుంటున్నటువంటి పంచాయతీ కార్యదర్శులు వ్యవహరిస్తున్న తీరు సక్రమంగా లేదనే విమర్శలు గట్టిగానే వినబడుతున్నాయి. గత అనేక రోజులుగా... గ్రామపంచాయతీలలో గ్రామాలలో ఎక్కడి చెత్త అక్కడే ఉంటూ దర్శనమిస్తున్నాయి. కనీసం వాటి పై అధికారులు దృష్టి సారించే పరిస్థితి లేదు. ట్రాక్టర్లకు సైతం డీజీలు సైతం లేని దుస్థితి నెలకుందనే వాదనలు బలంగానే వినబడుతున్నాయి. గ్రామపంచాయతీ నిధులు పక్క దారి పడుతున్నాయని విమర్శలు సైతం వెల్లువెత్తుతున్నాయి. డీజీలు డబ్బులు సైతం స్వాహా అవుతున్నట్టుగా చర్చ అక్కడక్కడ గట్టిగానే సాగుతున్నది.

### పత్తాలేని చెత్త ట్రాక్టర్..!

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అనేక గ్రామపంచాయతీలలో చెత్త ట్రాక్టర్లు గ్రామాలలో దర్శనమివ్వట్లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనీసం చెత్తపై గ్రామపంచాయతీ అధికారులు దృష్టి పెట్టటలేదని.. చర్చ జోరుగా సాగుతుంది. ఎక్కడి చెత్త అక్కడి దర్శనమిస్తూ చెత్త పై దృష్టి సారించకుండా అధికారులు సైతం గైరాజరవుతున్నారని విమర్శలు ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి.

### పడకేసిన పారిశుద్ధ్యం...

అనేక గ్రామపంచాయతీలలో చెత్త దర్శనమిస్తూ .. చెత్త నెత్తి నాధుడు ఎక్కడ కనరావడం లేదు. చెత్త నెత్తి ట్రాక్టర్లకు డీజిల్ సైతం ఇచ్చే పరిస్థితిలో గ్రామపంచాయతీలు లేవని వాదనలు వినిపిస్తున్నాయి. లిఇళ్లలో పేరుకుపోయిన చెత్త బస్తాలు: అనేక గ్రామపంచాయతీలలో ఉన్నటువంటి ఇళ్లలో చెత్త పేరుకుపోయి చెత్త బస్తాలు దర్శనమిస్తున్నాయి. చెత్త బస్తాలను సైతం ఎత్తే పరిస్థితుల్లో గ్రామపంచాయతీలు లేవు. చెత్త బస్తాలు ఎత్తించేందుకు గ్రామపంచాయతీల సెక్రటరీ సైతం ఎక్కడా కానరావడం లేదు. గ్రామాలలో గ్రామపంచాయతీ పరిసరాలలో ఉండాల్సినటువంటి గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎప్పుడొచ్చి వెళుతున్నారు ఏం చేస్తున్నారు.. అర్థం కాని పరిస్థితుల్లో ప్రజలు కొట్టిమెట్లాడుతున్నారు. ఈగలు, దోమలతో రోగాలు ప్రబలే ప్రమాదం: చెత్తను గ్రామపంచాయతీలు సక్రమంగా ఎత్తకపోవడంతో ప్రజలు అంటు రోగాల బారిన పడుతున్నారు. అనేక గ్రామాలలో విష జ్వరాలతో బాధపడుతూ ఉంటే.. మరో పక్క అంటువ్యాధులు చెత్త గబ్బు గబ్బు దర్శనంతో ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. ఈగలు దోమలతో రోగాలు ప్రబలే ప్రమాదం ఉందంటూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం అధికారులు ప్రభుత్వ ప్రజాప్రతినిధులు గ్రామపంచాయతీలపై దృష్టి సారించి చెత్తను ఎత్తే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు.

### సిబ్బంది నిర్లక్ష్యం.. పట్టించుకోని పాలనధికారులు..

గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం తీవ్రంగా కనిపిస్తుంది. కనీసం అధికారులు సైతం పాలనాధికారులు , గ్రామపంచాయతీలపై దృష్టి సాధించలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చెత్తను ఎత్తించే అధికారుల జాడ సైతం కనిపించకపోవడం విచారకరం. ఇకనైనా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామపంచాయతీల వ్యవస్థలపై అధికారులు జర కన్నేసి, దృష్టి సారించి చెత్తను ఎత్తి ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు.




# మహిళాలకు రక్షణతో పాటు సమానత్వం కల్పించడమే పిడిఎస్‌యూ ముఖ్య లక్ష్యం

- పిడిఎస్‌యూ మాజీ రాష్ట్ర నాయకురాలు లక్ష్మి, కార్యదర్శి వెంకటేష్

**ఖమ్మం, సెప్టెంబర్ 16–తొలి క్రాంతి:**

ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేయడం ద్వారానే మహిళా లకు సమానత్వంతో పాటు రక్షణ ఉంటుందని పి. డి. ఎస్. యూ రాష్ట్ర మాజీ గర్ల్స్ కన్వీనర్ కిచ్చం చెట్టి. లక్ష్మి పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ లు అన్నారు. ఈ రోజు పీడీఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఖమ్మం నగరం లోని ఎస్సి గర్ల్స్ హాస్టల్ నందు నిర్వహించిన పీడీఎస్ యూ 50 వసంతాల స్వర్ణోత్సవ సభలో ముఖ్యవక్తలు గా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా మహిళా లపై జరుగుతున్న దాడులకు మరియు వివక్షత వెతిరేకంగా పోరాడి న నాయకుడు కామ్రేడ్ జార్జ్ రెడ్డి అని అంతే కాదు ఉస్మానియా యూనివర్సిటీ ఎలక్షన్ చరిత్ర లో పి డి ఎస్ యూ అభ్యర్థి గా మొదటి సారి మహిళను యూనివర్సిటీ అధ్యక్షురాలిగా పోటీ చేసి గెలిపించిన నాయకుడు జార్జ్ రెడ్డి అన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్న త విద్యా అందించాలని విద్యార్థి ఉద్యమాన్ని ఉదతం చేసిన పీడీఎస్యూ కోట్లాది విద్యార్థులకు మార్గదర్శి అయ్యిందన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని ఉద్యమాలు కొనసాగిస్తు మహిళాలపట్లజరిగే వివక్షత,దాడులనుండి రక్షణకై ఉద్యమ పోరాటాన్ని ఉద్రతం చేసిన విద్యార్థి సంఘం పీడీఎస్ యూ అన్నారు. ఈ దేశంలో పేద,అట్టడుగు వర్గాలకు చెందిన విద్యార్థులందరికీ సమానమైన, శాస్త్రీయమైన విద్యను అందించాలని, జార్జ్ రెడ్డి, జె.సి. ఎస్. ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, చేరాలు, కోలా శంకర్, చాంద్ పాషా, స్నేహలత, రంగవల్లి, రమణయ్య, సాంబయ్య, లాంటి ఎందరో విప్లవ విద్యార్థి అమరా వీరుల ప్రాణ త్యాగం తోనే ప్రగతి శీల విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించిందన్నారు. అలా నిర్మించిన పి డి ఎస్ యూ ప్రగతి శీల విద్యార్థి ఉద్యమం నేటికీ 50సంవత్సరలు కావస్తున్న సందర్బంగా. ఈ నెల 30వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియం లో వేలాది మంది ప్రస్తుత, పూర్వ పి డి ఎస్ యూ నాయకులతో 50ఏళ్ళ వార్షికోత్సవ సభను ఉంటుందాని దానికి ప్రగతిశీల వాదులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ మాజీ జిల్లా నాయకురాలు మమత, నగర నాయకులు యశ్వంత్, అనూష, స్పందన, అలేఖ్య, శైలజ తదితరులు పాల్గొన్నారు.



# రైతులు ఆర్థికాభివృద్ధి సాదించేందుకు వైజ్ఞానికి ప్రదర్శనలు దోహదం

- రెండు రోజుల వైజ్ఞానికి ప్రదర్శనను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం, సెప్టెంబర్ 16–తొలి క్రాంతి:**

సాగులో మెళకువలు, నూతన వ్యవసాయపద్ధతులపై అవగాహన పెంచుకొని ఆర్థికాభివృద్ధి సాదించేందుకు వ్యవసాయ వైజ్ఞానికి ప్రదర్శనలు రైతాంగానికి దోహదపడతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, డీఆర్డీఏ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో రెండురోజులపాటు నిర్వహించనున్న జిల్లా స్థాయి వ్యవసాయ వైజ్ఞానికి ప్రదర్శనను సోమవారం కూనంనేని ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టరుతో కలిసి స్టాల్సును తిలకించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ అందుబాటులో ఉన్న నీటి వనరులను, వ్యవసాయ భూమిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని తద్వారా అధికోత్పత్తి సాధించడంపై ప్రదర్శలనతో అవగాహనా కలుగుతుందని తెలిపారు. వ్యవసాయరంగంలో వస్తున్న మార్పులు, అత్యాధునిక పరికరాలపై అవగాహన పెంచుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు, సిబ్బంది కేవలం వైజ్ఞానికి ప్రదర్శనలకు పరిమితం కాకుండా క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులకు అవగాహనా కలిగించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు, రైతులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.








# దేశ ఔన్నత్యాన్ని చాటిచెపుతున్న నవరాత్రి ఉత్సవాలు

- ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలి
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం, సెప్టెంబర్ 16–తొలి క్రాంతి:** వీధి వీదిన, గ్రామ గ్రామాన ఉల్లాసంగా జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు దేశ ఔన్నత్యాన్ని చాటి చెపుతున్నాయని, భవిష్యత్తు తరాలకు ఈ ఉత్సవాలు భారతీయ సంస్కృతిపై గౌరవాన్ని పెంచుతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం పట్టణ, పరిసర గ్రామాల్లో ఏర్పాటుచేసిన గణపతి మంటపాలు సోమవారం సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పలుచోట్ల మహా అన్నదాన కార్యక్రమాలను అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రజల్లో ఐకమత్యాన్ని, సంబంధాలు మెరుగుపర్చేందుకు ఉత్సవాలు దోహదం చేస్తాయని అన్నారు. ప్రతియేటా క్రమంతప్పకుండా ఉత్సవాలు నిర్వహిస్తూ సంస్కృతిని గౌరవించడం అభినందనీయమని, అందుకు ఉత్సవ కమిటీలు చేస్తున్న కృషిని కొనియాడారు. ఎలాంటి కవ్వింపు చేర్యాలకు తావులేకుండా నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించుకువలని, ప్రభుత్వ శాఖలు, పోలిసు శాఖలు నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలనీ సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, వాసి రెడ్డి మురళి, నేరెళ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.





# వినాయక నవరాత్రుల పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారే, బత్తుల అంజి

**ములకలపల్లి, సెప్టెంబర్ 16–తొలి క్రాంతి:**

ములకలపల్లి మండలంలోని జగన్నాథపురం ,రాజుపేట,ములకలపల్లి రామాంజనేయపురం,కమలాపురం, నల్లమూడి, సూరంపాలెం పలుగ్రామాల్లో కొలువుతిరిన గణనాదుని మండపాలలో నవరాత్రుల సందర్బంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదానాలు ప్రారంభించిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జిల్లా కాంగ్రెస్ నాయకుడు మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి, కారం సుధీర్ శనగపాటి రవి, ఈర్ల ఉమా మహేష్, గ్రామ పెద్దలు విగ్రహా కమిటీ సభ్యులు, యువకులు, మహిళాలు, పిల్లలు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.





# నేడు ఉచిత కంటి వైద్య శిభిరం

**దమ్మపేట, తొలిక్రాంతి:**

లయన్ కంటి ఆసుపత్రి వైరా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం దమ్మపేట మండల కేంద్రంలో ఉచిత కంటి పరిక్షలు నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ నాయకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రమంలో దమ్మపేట శాఖ అధ్యక్షులు అంకత మహేశ్వరరావు, క్యాంప్ చైర్మన్ దారా యుగంధర్ లు మాట్లాడుతూ మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిపుణులైన వైద్యులతో కంటి పరిక్షలు చేసిన అనంతరం ఏవైనా ఇబ్బందులుంటే తక్కువ ఖర్చుతో కళ్ళద్దాలు అమర్చడంతో పాటు అవసరమైన వారికి ఆపరేషన్ లు చేయించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిరుపేదలు ఎవరైనా కంటి సమస్యలతో బాధపడుతుంటే ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి హాజరవ్వాలని సూచించారు.



# అంబేద్కర్ నగర్లో అన్నదానం

- దాతలు కమ్మంపాటి సమ్మయ్య, జయ దంపతులు

**ములకలపల్లి, సెప్టెంబర్ 16–తొలి క్రాంతి:**

ములకలపల్లి మండలంలోని అంబేద్కర్ నగర్ గ్రామంలో జై భీమ్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని కాంపాటి సమ్మయ్య దంపతులు ఘనంగా నిర్వహించారు. అదే విధంగా మండపంలో వినాయకునికి పూజారితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ విఘ్నేశ్వరుడు అందరి విఘ్నాలు తొలగించి కరుణా కటాక్షాలు కురిపించాలని గ్రామ ప్రజలు అంతా సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని వినాయకుని వేడుకున్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన యూత్ పిల్లలకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్న కమిటీ సభ్యులను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు , యూత్ , గ్రామ పెద్దలు , మహిళలు , పిల్లలు తదితరులు పాల్గొన్నారు.